విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

క్రీడలతో మానసికోల్లాసం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- ఉత్సాహంగా సాగిన పోలీస్ క్రికెట్ మ్యాచ్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 14 : క్రీడలు మానసికోల్లాసం, స్నేహభావం పెంపొందుతుందని ఎస్పీ అఖిల్ మహజన్ సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని మొదటి బైపాస్‌లోని మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ మ్యాచ్‌కు హాజరై, మాట్లాడారు. నిత్యం బిజీగా ఉండే పోలీసులకు ఆహ్లాదకరంగా గడిపేందుకు పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు చంద్రశేఖర్, మురళీకృష్ణ, సీఐలు కృష్ణ, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్ తదితరలు ఉన్నారు.

సెలక్షన్ కమిషన్ ఉద్యోగానికి ఎంపిక

అభ్యర్థులను అభినందిస్తున్న ఎస్ఐ మారుతి, ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్

వేములవాడ రూరల్, డిసెంబర్ 14: వేములవాడ పట్టణంలోని యువఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందిన ఇద్దరు యువకులు స్టాప్ సెలక్షన్ కమిషన్ ఉద్యోగానికి ఎంపికయ్యారని యువ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొడిసెల రాజశేఖర్‌గౌడ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మం డలంలోని జయవరానికి చెందిన అరవిం ద్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్, కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన రాకేశ్ సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగాల్లో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఆరు నెలలుగా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది యువకులు ఉద్యోగాలు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. యువకులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి ఉద్యోగం కోసం ప్రయత్నించాలన్నారు. అనంతరం యువకులను ఎస్ మారుతి అభినందించారు.

ఇద్దరు రిమాండ్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 14 : రాస్తా రోకోల పేరుతో రోడ్ల మీదుకు వచ్చి ప్రజా రవాణాకు, శాంతిభద్రలకు విఘాతం కలిగించిన ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ మేరకు గంభీరావుపేట మండలం ఆర్‌ఆర్ కాలనీకి చెందిన చల్లా రమేశ్ గత నెల 24న రోడ్డు ప్రమాదంలో మరణించగా, నష్టపరిహారం విషయంలో సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డుపై కూర్చొని ప్రజా రవాణాకు ఇబ్బందులు చేసినట్లు తెలిపారు. దీనిలో చల్లా బాలరాజ్, చల్లా సతీశ్, శివరాత్రి లక్ష్మణ్, నర్సవ్వ, భాగ్య, సంతోష్, సంపంగి మల్లవ్వ, కొమ్మురాజు ఐలయ్య ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కాగా, వారిలో ఏ1, ఏ2 లైన శివరాత్రి లక్ష్మణ్, చల్ల సతీష్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ పోరాడుతుంది

- పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య
- సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరానికి సంఘీభావం తెలిపిన నాయకులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 14 : అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సంఘం (విద్యాశాఖ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షా శిబిరానికి శనివారం బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. కార్పొరేట్‌లో చదవలేని పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థలల్లో చదువుతున్నారన్నారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్ అని గుర్తుజేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేని క్రమంలో నాణ్యమైన పనితీరును అందించలేకపోతారన్నారు. సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సమస్యలపై స్పందించి ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా ప్రభుత్వ నుంచి రావాల్సిన సౌకర్యాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ. 25 లక్షలు ఇవ్వాలని, తదితర డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో అసెంబ్లీలో సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధించే దిశగా బీఆర్ఎస్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, టీడీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు న్యాలకొండ రాఘవ రెడ్డి, మ్యాన రవి, సత్తార్, సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు గ్రామీణులకు సేవలు అందించాలి

బోయినపల్లి, డిసెంబర్ 14 : ఆర్ఎంపీ, పీఎంపీలు గ్రామీణ ప్రజలకు ప్రాథమిక చికిత్స అందించి, ఆదరాభిమానాలు పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. శనివారం మండలంలోని ఆర్ఎంపీ భవనంలో ఆర్ఎంపీ, పీఎంపీలు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆర్ఎంపీలు తమ సమస్యలను తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎం రాజేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ బీ ఎల్లేశ్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఉపేందర్, రమేశ్, డైరెక్టర్లు బాబు, లచ్చయ్య, ఆర్ఎంపీల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గణేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమణ

కార్మిక చట్టాలను హరిస్తున్న కేంద్రం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమణ

కలెక్టరేట్, డిసెంబర్ 14 : కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. ఈ నెల 15న సీఐటీయూ ఆధ్వర్యంలో సిరిసిల్ల లేబర్ అడ్డా వద్ద జరిగే భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సమావేశంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల లేబర్ అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు కోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ హాజరై మాట్లాడారు. సిరిసిల్ల లేబర్ అడ్డా మీద పని చేస్తున్న స్థానిక కార్మికులకే పని కల్పించాలని, వలస కార్మికులతో తక్కువ కూలీకి పని చేస్తున్న వారిపై వలస కార్మికులు చట్టం ప్రకారం.. లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేబర్ అడ్డా మీద కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికులందరికీ లేబర్ కార్డులు అందించాలని, వెల్ఫేర్ బోర్డు స్కీంలకు సంబంధించి కార్మికులకు బెనిఫిట్స్ పెంచాలన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం యూనియన్ ఐడెంటిటీ కార్డులు కార్మికులకు చేసి ఇస్తామని, 15న ఉదయం 8.00 గంటలకు రెండు ఆధార్ కార్డు జిరాక్స్‌లు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకొని సిరిసిల్ల లేబర్ అడ్డా వద్ద నిర్వహించే సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పోకల దేవయ్య, అక్కెనపెల్లి పోచమల్లయ్య, ఎండీ బాబు, దుర్గయ్య, నవీన్, హన్మవ్వ, పుష్ప, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి జ్యోతిర్మయి

రాజీయే రాజమార్గం..

వేములవాడ, డిసెంబర్ 14 : వేములవాడ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం మెగాలోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి పలు కేసులకు సంబంధించి కక్ష దారుల మధ్య రాజీ కుదిర్చి కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏండ్ల తరబడి వివిధ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు పడుతున్న కక్షిదారులు లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని క్రిమినల్ సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, కుటుంబ వివాధాలు, చెక్ బౌన్స్ కేసులను లోక్ అదాలత్‌లో సామరస్య పూర్వకంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. 690 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఏజీపీ పుప్పాల భానుకృష్ణ, లోక్ అదాలత్ సభ్యులు నాగుల సత్యనారాయణ, నక్క దివాకర్ న్యాయవాధులు పిట్టల మనోహర్, గొంటి శంకర్, బొడ్డు ప్రశాంత్‌కుమార్, బొడ్డు గంగరాజు, కాతుబండా నర్సింగరావు, బొజ్జ నరేశ్, నాగేంద్రబాబు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

సంపులోకి వస్తున్న కలుషిత నీరు

రంగు మారిన మిషన్ భగీరథ నీరు

వీర్నపల్లి, డిసెంబర్ 14 : మండలకేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న మిష న్ భగీరథ నీరు రంగు మారింది. ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ఇం టింటికీ మిషన్ భగీరథ నీరు అందిస్తోం ది. కంచర్ల పంప్ హౌస్ నుంచి వీర్నపల్లి మండల కేంద్రంలోని సంపులోకి వచ్చిన నీటిని ట్యాంకులోకి పంపిస్తారు. పంప్‌హౌస్ నుంచి సంపులోకి రంగు మారిన నీరు వస్తుండడం, ఈ నీరే కులాయిలకు సరఫరా అవుతుండడంతో ప్రజలు భ యందోళన చెందుతున్నారన్నారు. కలుషితమై తాగడానికి ఏమాత్రం పనికిరాకుం డా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కలుషిత నీరు సరఫరా కాకుండా చూడాలని కోరుతున్నారు.

అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఎంపిక

వేములవాడ రూరల్, డిసెంబర్ 14: పట్టణంలోని ప్రభుత్వ బీసీ కాలేజీ బాయ్స్ హాస్టల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు అంతర్రాష్ట్ర విశ్వ విద్యాలయాల వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. మండలంలోని చీర్లవంచకు చెందిన ఈసరి అఖిల్, రుద్రంగికి చెందిన సిరిపురం మధుసూదన్ బీసీ హాస్టల్ ఉంటూ డిగ్రీ చదువుకుంటున్నారు. శాతావాహన యూనివర్సిటీలో జరిగిన వాలీబాల్ పోటీల్లో వీరు ఎంపిక కాగా, కేరళ రాష్ట్రంలో జరిగే అంతరాష్ట్ర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీల్లో వీరు పాల్గొననున్నారు. విద్యార్థుల ఎంపికపై బీసీ వెల్ఫేర్ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

CHANGE OF NAME

★Rudra Ananya, W/o. Rudra Srinivas, H.No. 2-85/1, Ramnagar, Choppadandi village & mandal, Karimnagar Dist. My Name was changed to Adepu Meenakumari W/o. Rudra Srinivas.
NTK-335496

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఆశ కార్యకర్తల బస్సు జాతను విజయవంతం చేయాలి

కలెక్టరేట్, డిసెంబర్ 14 : డిసెంబర్ 15 నుంచి నిర్వహించే ఆశ కార్యకర్తల బస్సు జాతను విజయవంతం చేయాలని ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బీ మంజుల సూచించారు. ఈ మేరకు శనివారం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం బీవైనగర్‌లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్‌లో యూనియన్ అధ్యక్షురాలు బీ మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆశ కర్యాకర్తల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఆశ వర్కర్ల బస్సు జాతా జిల్లాలో విజయవంతం కోసం చర్చించారు. అనంతరం బస్సుజాత పోస్టర్‌ను సీఐటీయూ నాయకులు ఆవిష్కరించారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు భారతి, గాయత్రి, చంద్రకళ, పోచమల్లు పాల్గొన్నారు.

లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంగి, డిసెంబర్ 14 : జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్‌లైన్ రుసుంతో నిర్వహిస్తున్న ద్విచక్ర వాహన లైసెన్స్ మేళాను మండల లైసెన్స్ లేని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ అశోక్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో డ్రైవింగ్ వచ్చి లైసెన్స్ లేని 18 ఏండ్లు నిండిన యువతీయువకుల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్దేశిత ఆన్‌లైన్ రుసుంతో వాహన లైసెన్స్ మేళను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు డిసెంబర్ 19వ న సాయంత్రం 5 గంటలలోపు పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం

వేములవాడ రూరల్, డిసెంబర్ 14: ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని చింతల్‌ఠాణా గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిడ్‌మానేరు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 14 : మండల కేంద్రంలో శనివారం ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల నుంచి కామారెడ్డి వెళ్తున్న బస్సు కొత్త బస్టాండ్‌లోని మదర్స్ లవ్ విగ్రహం వద్ద బస్టాండ్‌లోకి వెళ్లేందుకు మలుపు తిరిగింది. ఈ క్రమంలో వీర్నపల్లి మండలం మద్దిమల్లకు చెందిన బానోత్ ప్రకాశ్ తన భార్య కవిత, రెండేండ్ల కుమారుడు శివను బైక్‌పై వెనక కూర్చోబెట్టుకుని సిరిసిల్ల వైపు వెళ్తూ మలుపు తిరిగిన బస్సును ఢీకొట్టాడు. దీంతో ప్రకాశ్‌కు తీవ్రగాయాలు కాగా, భార్యాబిడ్డలకు స్వల్పగాయాలయ్యాయి. వారిని మండల కేంద్రంలోని చికిత్స కోసం స్థానిక దవాఖానకు తరలించారు.

పోస్ట్ ఆఫీస్‌లో పథకాలపై అవగాహన సదస్సు

బోయినపల్లి, డిసెంబర్ 14: పోస్ట్ ఆఫీస్ పరిధిలోని కొదరుపాక పోస్ట్ ఆఫీస్‌లో గ్రామ ప్రజలకు పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అధికారి మల్లేశం, సబ్ పోస్ట్ మాస్టర్ స్వామి, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ కుమారస్వామి, కట్ట కిరణ్, విజయ్, చంద్ర శేఖర్, నాగభూషణం, మారుతి, రాజు పాల్గొన్నారు.

రబీ పంటకు మానేర్ నీరు విడదల



మానేర్ ఆయకట్టుకు నీరు విడుదల చేస్తున్న అధికారులు

ముస్తాబాద్, డిసెంబర్ 14 : మానేర్ ఆయకట్టుకు ఎగువ మానేరు నీరు విడుదల చేసినట్లు డీఈ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానేరు ప్రాజెక్ట్ నుంచి, లోతుకుంటకు నీరు చేయడం చేరిందని, త్వరలోనే ముస్తాబాద్ మండలంలోని ఆయా గ్రామాల ఆయకట్టుకు నీరు చేరుతుందన్నారు. రైతులు వారి పొలాలకు నీరు వచ్చే పిల్ల కాల్వలను శుభ్రం చేసుకోవాలని సూచించారు. నీరు వృథా పోనీయకుండా పొలాలకు మాత్రమే పోయేలా ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేరెంట్స్ ఆశలను నిజం చేయాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- గురుకులాల్లో కామన్ డైట్ ప్రారంభం

ఎల్లారెడ్డిపేట : కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ

చందుర్తి/ముస్తాబాద్/రుద్రంగి/కోనరావుపేట/ఇల్లంతకుంట/గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 14 : ఎన్నో ఆశలతో గురుకులకు పంపించిన తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఎస్పీ అఖిల్ మహజన్ విద్యార్థులకు సూచించారు. శనివారం దుమాలలోని ఈఎంఆర్ఎస్‌లో విద్యార్థులకు పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జిలకు సంబంధించిన కామన్ డైట్ మెనూను ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముం దు పాఠశాలలోని వంటగది, ప్రయోగశాలలు, జిమ్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంచందర్, ఓఎస్డీ కే రామారావు, ప్రిన్సిపాల్ మంజీత్ ఉన్నారు. మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో కామన్ డైట్ మెనూను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, ఏఎంసీ చైర్మన్ సాబెరా బేగం ప్రారంభించారు. ఇల్లంతకుంట ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వసతి గృహాల్లో కామన్ మెనూ కార్యక్రమాన్ని ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రారంభించారు. ఆయా కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య రెడ్డి, తహసీల్దార్ ఫారూక్, మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శశికళ ఉన్నారు. కోనరావుపేట మండలంలోని ధర్మారం ఎస్సీ బాలుర వస తి గృహంలో కామన్ డైట్ మెనూను ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి ప్రారంభించారు. రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ, సంక్షేమ వసతి గృహంలో ప్రభుత్వం ప్రారంభించిన న్యూ కమన్ డైట్ కార్యక్రమాన్ని ఎంపీడీవో నటరాజ్, సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్రస్వామి, నాయకులు ప్రారంభిచారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఎంసీ చైర్ పర్సన్ తలారీ రాణి–నర్సింలు, తహసీల్దార్ సురేశ్, కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. చందుర్తి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తామని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్, నాయకులు పులి సత్యం గౌడ్, గొట్టే ప్రభాకర్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 14 : క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు హాజరై, మాట్లాడారు. చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్, ఉపాధ్యాయ బృందం తదితరలు ఉన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

గూడెం గ్రామ వాసి సద్గుణాచారికి గ్రామస్తుల అభినందన..

సద్గుణాచారిని సన్మానిస్తున్న నాయకులు

ముస్తాబాద్, డిసెంబర్ 14: మండలంలోని గూడెం వాస్తవ్యులు రాజూరీ సద్గుణాచారి వాస్తు జ్యోతిష్య శాస్త్ర ప్రతిభకు పట్టం కడుతూ పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. 2024 డిసెంబర్ 11న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి పట్టణంలోనీ మహతి ఆడిటోరియంలో ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సభ్యులు, కేపీ, నాడీ సెమినార్‌లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూ డెం గ్రామానికి చెందిన ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితులు విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణాచారిని సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ స్వామివారి 26వ తరం ప్రధాన అర్చకులు, జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ పీవీ రంగాచార్యులు, తెలంగాణ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ డాక్టర్ కృష్ణమూర్తి ఆచార్యులు, బ్రహ్మశ్రీ కాసర్ల మనోహర్ శాస్త్రి పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్‌ల అందజేత

టీ షర్ట్‌లను అందజేస్తున్న నాయకులు

వేములవాడ రూరల్, డిసెంబర్ 14 : మండలంలోని అచ్చన్నపల్లికి చెందిన దానే తిరుపతి కబడ్డీ క్రీడాకారులకు టిషర్ట్‌లను అందజేశారు. మండలంలోని నూకలమర్రి గ్రామంలో జరుగుతున్న ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడకారులకు టీషర్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, గ్రామీణ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. నేడు కబడ్డీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండగా గ్రామీణ స్థాయి క్రీడాకారులు కబడ్డీలో రాణిస్తున్నారనీ పేర్కొన్నారు. అనంతరం టీషర్ట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిసే సదానందం, నాయకులు మంద రాజేందర్, జంగం వంశీ, గౌతమ్, చైతన్య యూత్ అధ్యక్షులు కిశోర్, గౌతమ్, సభ్యులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

మాట్లాడుతున్న జిల్లా జడ్జి ప్రేమలత

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత

గాంధీ చౌక్, డిసెంబర్ 14: లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా కేసులు సత్వరంగా పరిష్కారం అవుతాయని సిరిసిల్ల జడ్జి ఎన్ ప్రేమలత అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు తుది తీర్పని హైకోర్టు అప్పీళుకు వెళ్లే అవకాశం ఉండదని వారు తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీ చేసుకున్న సివిల్ కేసుల్లో కోర్టు ఫీజులు తిరిగి ఇస్తామని తెలిపారు. లోక్ అదాలత్‌లో 5096 కేసులు పరిష్కారం అయినాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి రాధిక జైశ్వాల్, ఏఎస్పీ చంద్రయ్య, జూనియర్ సివిల్ జడ్జీలు ప్రవీణ్, సృజన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్, పీపీ పెంటం శ్రీనివాస్, న్యాయవాదులు, కక్షిదారులు ఉన్నారు.